క్లుప్తంగా

డివిజన్‌ అభివృద్ధే లక్ష్యం



జెడ్సీ హేమంత్‌కేశవ్‌ పాటిల్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్‌ సుజాతనాయక్‌

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్‌ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కార్పొరేటర్‌ బానోతు సుజాతానాయక్‌ సోమవారం ఎల్‌బీ నగర్‌ జోనల్‌ కార్యాలయంలో కమిషనర్‌ హేమంత్‌ కేశవ్‌ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. డివిజన్‌ అభివృద్ధే తన లక్ష్యమని, కాంగ్రెస్‌ ప్రభుత్వం ఏర్పడినప్పడి నుంచి డివిజన్‌కు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

వీల్‌చైర్‌ బాస్కెట్‌బాల్‌ జాతీయ జట్టులో సురేష్‌కు చోటు



మన్సూరాబాద్‌: నవంబర్‌ 4వ నుంచి 16 వరకు థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌ జరగనున్న ఏషియన్‌ జోనల్‌ చాంపియన్‌ షిప్‌ వీల్‌చైర్‌ బాస్కెట్‌బాల్‌ టోర్నమెంట్‌కు ఎల్‌బీనగర్‌కు చెందిన దివ్యాంగుడు ధరావత్‌ సురేష్‌ ఎంపికయ్యాడు. ఈ మేరకు వీల్‌చైర్‌ బాస్కెట్‌బాల్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ ఇండియా జాతీయ జట్టును ఇటీవల ప్రకటించారు.

తల్లీ కూమార్తె అదృశ్యం



హస్తినాపురం: భర్తతో గొడవపడి కూతురితో సహా ఓ గృహిణి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గోనెల కళ్యాణి, గోనెల రవి దంపతులు తన రెండ్నునర సంవత్సరాల కూతురితో కలిసి ఆర్టీసీ కాలనీలో ఉంటున్నారు. ఈ నెల 18న ఇద్దరి నడుమ గొడవ జరిగింది. రవి పనికి వెళ్లిన తర్వాత కల్యాణి తన కుమార్తెను తీసుకుని వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చిన రవికు భార్య కూతురు కలిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నిబంధనల ఉల్లంఘనులకు జరిమానా

చాదర్‌ఘాట్‌: వినాయక చవితి నిమజ్జన సమయంలో డీజే వాడినందుకు రూ. 3 లక్షల జరిమానా విధించిన ఘటన చాదర్‌ఘాట్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ మురారి వివరాల ప్రకారం.. ఆనంద్‌నగర్‌కు చెందిన ఆర్గనైజర్‌ గణేష్‌ నిమజ్జన సమయంలో డీజే ఉపయోగించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కోర్టులో హాజరు పరచగా కోర్టు రూ. 3 లక్షలు జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

మరో కేసులో..

నిమజ్జన సమయంలో ఉత్తర్వులను ధిక్కరించి బాణాసంచా పేల్చినందుకు నిర్వాహకులపై కేసు నమోదు చేయగా కోర్టు రూ. 10 వేల జరిమానా విధించింది.

ఉద్యోగం పేరుతో బురిడీ

మహిళ నుంచి రూ. 96 వేలు కాజేసిన వైనం

నాగోలు: పార్ట్‌టైమ్‌ ఉద్యోగం పేరులో ఓ మహిళ నుంచి రూ. 96 వేలు కాజేసిన ఘటన ఎల్‌బీనగర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ఎల్‌బీనగర్‌ ఎస్‌బీహెచ్‌ కాలనీకి చెందిన శ్రీవర్షిణి వాట్సాప్‌లో ఇంటి వద్ద ఉండి ప్యాకింగ్‌ చేస్తూ డబ్బులు సంపాదించుకోవచ్చని ప్రకటన వచ్చింది. ఆ నంబర్‌కు ఫోన్‌ చేయగా మొదటిగా చిన్న ప్యాకింగ్‌ వివరాలు పింపంచాడు. అది పూర్తి చేసినందుకు రూ. 120 ఇచ్చాడు. ఆ తర్వాత ప్యాకింగ్‌ మెటీరియల్‌ కోసం మరింత డబ్బులు కావాలని శ్రీవర్షిణి కోరగా నమ్మిన ఆమె తన దగ్గర ఉన్న రూ. 96 వేలను పింపించింది. అవతలి వ్యక్తి నుంచి స్పందక రాకపోవడంతో మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.27, వంకాయ రూ.23, బెండ రూ.38, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్‌ రూ.18, క్యాబేజీ రూ.18, క్యారెట్‌ రూ.45, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.50, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.25, మునగ రూ.125, కందగడ్డ రూ.45, బీట్‌రూట్‌ రూ.33, కీర రూ.23, బీన్స్‌ రూ.45, క్యాప్సికమ్‌ రూ.50. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.



చెరువును తలపిస్తున్న బంజారా కాలనీ రోడ్డు



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నీట మునిగిన జాతీయ రహదారి

జల దిగ్బంధం

హయత్‌నగర్‌: భారీ వర్షానికి ఎల్‌బీనగర్‌, మలక్‌పేట ప్రాంతాలన్నీ జల దిగ్బంధమయ్యాయి. తుర్కయాంజాల్‌ మాసబ్‌ ట్యాంక్‌ చెరువు అలుగు నీరు ఇంజాపూర్‌ జిలాన్‌ఖాన్‌ చెరువులోకి వస్తున్న వరద నీరు అక్కడి నుంచి హయత్‌నగర్‌–మునుగనూరు బండిరేగుల కల్వర్టు గుండా వస్తున్న వరద కాలువ నిండి పక్కనే ఉన్న బంజారా కాలనీల్లోని పలు ఇళ్లల్లోకి చేరింది. దీంతో ఆదివారం రాత్రంతా జాగారణ చేయాల్సి వచ్చింది.

వనస్థలిపురం: విజయవాడ జాతీయ రహదారిపై చింతలకుంట వద్ద రోడ్డుపై వరద ప్రభావంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతీయ రహదారి పక్కన అసంపూర్తిగా ఉన్న కల్వర్టులు పూర్తిగా నీటితో నిండిపోవడంతో కల్వర్టులు ఎక్కడున్నాయో తెలియక వాహనదారులు ఇక్కట్లకు గురయ్యారు.



వనస్థలిపురం ఆంధ్రకేసరినగర్‌లో కొట్టుకుపోతున్న బైక్‌ను పట్టుకుంటున్న దృశ్యం



ఆగమయ్యనగర్‌ కాలనీలోకి భారీగా పారుతున్న వరద



హయత్‌నగర్‌ సాయిభవానీనగర్‌కాలనీలోకి వెళ్తున్న నీరు



హయత్‌నగర్‌ పాతరోడ్డుపై ఏర్పడిన గొయ్యిలో నిలిచిన నీరు

చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలి

చైతన్యపురి: రహదారులపై పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని చైతన్యపురి కార్పొరేటర్‌ రంగా నర్సింహగుప్తా అన్నారు. ఫణిగిరి కాలనీ, మారుతీనగర్‌ ఈస్ట్‌ కాలనీల్లో సోమవారం ఆయన పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను కార్పొరేటర్‌ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ రత్నసాయి, వాటర్‌వర్క్స్‌ మేనేజర్‌ గిరిధర్‌, జవాన్‌ శ్రీకాంత్‌, శానిటేషన్‌ సిబ్బంది శ్రీరాములు, కాలనీవాసులు శంకర్‌, విజయ్‌, సువర్ణ, ఉమేష్‌, మధు. జగన్‌, సందీప్‌, రాజేష్‌ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న రంగానర్సింహగుప్తా

ముంపు బాధితులను ఆదుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సైదాబాద్‌: తరచూ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఐఎస్‌సదన్‌ డివిజన్‌ సీపీఐ కార్యదర్శి షేక్‌ మహమూద్‌ సోమవారం సీపీఐ నాయకులతో కలిసి సైదాబాద్‌ తహసీల్దార్‌ జయశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా సైదాబాద్‌ మండల పరిధిలోని సింగరేణి కాలనీ, ఖాజాబాగ్‌, నీలం రాజశేఖర్‌రెడ్డి నగర్‌, సాయినగర్‌ తదితర బస్తీలలో నివసించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముంపు బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో శంకర్‌ నాయక్‌, అంజయ్య, దశరథ్‌ ఉన్నారు.

పనితీరులో మార్పులేకే సమస్యలు

బడంగ్‌పేట్‌: వందరోజుల ప్రణాళికలో నాలాల శుభ్రత చేయకపోవడం వల్లే కాలనీలు ముంపునకు గురవుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. సోమవారం ఆమె బడంగ్‌పేట మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలోని అల్మాస్‌గూడలో ముంపునకు గురైన జయ శంకర్‌ కాలనీ, సాయిరాం కాలనీల్లో సందర్శించారు. ఇళ్లల్లోకి చేరిన వరద, మురుగును పరిశీలించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వంద రోజుల ప్రణాళిక సక్రమంగా అమలు చేయలేక పోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్న అధికారుల్లో మార్పు రాకపోవడంపై మండిపడ్డారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే ప్రజలకు అందుబాటులో ఉండాలని బీఆర్‌ఎస్‌ నాయకులకు పిలుపునిచ్చారు. కమిషనర్‌ సరస్వతితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ కార్పొరేషన్‌ అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు కృష్ణ, రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

తప్పుడు ప్రచారంపై డీసీపీకి ఫిర్యాదు

మన్సూరాబాద్‌: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు తనపై బీఆర్‌ఎస్‌ సోషల్‌ మీడియా బృందం తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌ రెడ్డి సోమవారం ఎల్‌బీనగర్‌ డీసీపీ ప్రవీణ్‌ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చేసి ఓర్వలేక బీఆర్‌ఎస్‌ సోషల్‌ మీడియా బృందం తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కీసరలోని భూ సమస్య వివాదానికి తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



ఏసీపీకి ఫిర్యాదు అందజేస్తున్న గడ్డిఅన్నారం కాలనీవాసులు

మలక్‌పేట: అక్బర్‌బాగ్‌ డివిజన్‌ బీ–బ్లాక్‌లోని జీహెచ్‌ఎంసీ సర్కిల్‌–6 కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. సర్కిల్‌ డిప్యూటీ కమిషనర్‌ ఎంఐకే అలీ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టౌన్‌ప్లానింగ్‌ ఏసీపీ భాస్కరన్‌ గజానంద్‌ ప్రజల నుంచి ఫిర్యాదు స్వీకరించారు. ఏఎంసీ షాబుద్దీన్‌, సెక్షన్‌ ఆఫీసర్‌ నర్సింగ్‌ రావు, మక్సూద్‌, సురేందర్‌ ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

నాగోలు: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని నాగోలు కార్పొరేటర్‌ చింతల అరుణ సురేందర్‌ యాదవ్‌ అన్నారు.సోమవారం నాగోలు డివిజన్‌ పరిధి హనుమాన్‌నగర్‌ కాలనీలో చేపట్టిన తాగునీటి పైపులైన్‌ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్‌ అర్చన, బీజేపీ నాయకులు సిద్దాల అయిలయ్య,రావుల శ్రీనివాస్‌,కాలనీ వాసులు చంద్ర శేఖర్‌,పీఎస్‌ శర్మ,రాంరెడ్డి,రవీంద్రాచారి, వెంకటయ్య, కోటయ్య నాయుడు పాల్గొన్నారు.



పైపులైన్‌ పనులకు శంకుస్థాన చేస్తున్న అరుణ

ఓపెన్‌ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి



ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్‌: ఐఎస్‌సదన్‌ డివిజన్‌ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్‌ జిమ్‌లను కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్‌ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి సూచించారు. సోమవారం డివిజన్‌లోని సింగరేణి ఆఫీసర్స్‌ కాలనీ పార్కులో రూ. 6.86 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను ఆమె కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. ఉదయం సాయంత్రం వేళల్లో వ్యాయామం కోసం పార్కులకు వచ్చే వారికి అనుకూలంగా ఉంటుందని కాలనీల్లోని పార్కుల్లో ఓపెన్‌ జిమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యాయామం చేయటంతో మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రేణుక, అరుణ, శ్రీదేవి, జ్యోతి, సునీత, గాయత్రి, సరిత పాల్గొన్నారు.

ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

చాదర్‌ఘాట్‌: రిహాబిలిటేషన్‌ కౌన్సిల్‌ ఆఫ్‌ ఇండియా (ఆర్‌సీఐ) అనుమతి లేకుండా బ్యాచిలర్‌ ఆఫ్‌ అడియాలజీ అండ్‌ స్పీచ్‌ లాంగ్వేజీ పాథాలాజీ కోర్స్‌ నడుపుతున్న ప్రైవేట్‌ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సోమవారం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు ఎన్‌పీఆర్‌డీ ప్రధాన కార్యదర్శి అడివయ్య, కోశాధికారి వెంకటేష్‌ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో రెండు, ప్రైవేటు రంగంలో 3 కళాశాలల్లో ఆర్‌సీఐ అనుమతి లేకుండానే అడియాలసీ కోర్స్‌ను నడుపుతున్నారన్నారు. ఆర్‌సీఐ చట్టం ప్రకారం స్పెషల్‌ ఎడ్యుకేషన్‌ లేదా వికలాంగుల కోసం పునరావాస సౌకర్యాలు కల్పించేందుకు సంస్థలు నడపాలన్న ఆర్‌సీఐ అనుమతి ఉండాలి అన్నారు. ప్రభుత్వ సంస్థలే అనుమతి లేకుండా కోర్స్‌లను నడపడం ఎంత వరకు సమంజమన్నారు.



వినతి పత్రం ఇస్తున్న ఎన్‌పీఆర్‌డీ ప్రతినిధులు



ప్రత్యేక అలంకరణలో పోచమ్మ దేవి



బాల త్రిపుర సుందరి ఆలంకరణలో ప్రత్యంగిర అమ్మవారు



స్వర్ణకవచ దుర్గాదేవిగా విజయదుర్గా మాతా



బాలత్రిపుర సుందరీ దేవీగా



మన్సూరాబాద్‌ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్‌, కొప్పుల విఠల్‌రెడ్డి



సలీంనగర్‌ బాబా టెంపుల్లో.. బీజేపీ అధ్యక్షుడు దినేష్‌, కమిటీ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి పూజలు



చైతన్యపురి హనుమాన్‌నగర్‌లో భగత్‌సింగ్‌ యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు

దుర్గమ్మ దర్శనం.. భక్తుల పరవశం

దసరా నవరాత్రి ఉత్సవాలను ఎల్‌బీనగర్‌, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని మండపాలు, దేవాలయాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారు ప్రతిరోజు ఒక్కో అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు.

–ఎల్‌బీనగర్‌, మలక్‌పేట జోన్ల బృందం



కుంకుమార్చన చేస్తున్న మహిళలు



పూజల్లో పాల్గొన్న సంరెడ్డి సురేందర్‌రెడ్డి



కుర్మగూడలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న భక్తులు